**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.23-01-2020న గురువారం ఉదయం గం.11-00 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు**

1/107- ది.17-12-2019వ తేదీన ROC No.13021/49/2019/D-2 గల సర్క్యులర్ ద్వారా CDMA వారు G.O.Ms.No.570 MA&UD (Ele.-2), dt.06-11-1996 ; G.O.Ms.No.328 MA&UD (Ele.2) dt.20-04-2005 మరియు G.O.Ms.No.58 MA&UD (G), dt.12-01-2020 ప్రకారము 2011 జనాభా **ప్రాతిపదికన వార్డుల పునర్విభజన చేయవలసినదిగాను మరియు పునర్విభజన చేసిన వార్డుల వివరములను ఫారం-**1 నందు నగర ప్రజల నుండి సలహాల నిమిత్తము ప్రచురించవలసినదిగాను, అదే విధముగా కౌన్సిల్ వారి అభిప్రాయములు, సలహాలు మరియు అభ్యంతరముల కొరకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తెలిపినారు.

G.O.Ms.No.17 MA&UD (G-2) Dept., dt.10-01-2020 గల ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థను 64 వార్డులుగా **పునర్విభజన చేయబడినవనియూ మరియు ప్రభుత్వము వారి ది.**06-11-1996 **గల** G.O.Ms.No.570 MA&UD (Ele.-2) గల ఉత్తర్వులలో జారీ చేయబడిన ఆంధ్రప్రదేశ్ నగరపాలక సంస్థల వార్డుల హద్దుల **పునర్విభజన నియమ నిబంధనల నెం.**8 ననుసరించి ప్రారంభ ప్రకటనను తయారు చేయటమైనదనియూ సదరు ప్రకటన యందు వార్డులకు నిర్దేశించబడిన హద్దుల నిర్ణయముపై నగర ప్రజల నుండి అభ్యంతరములను వారి సలహాలను కోరటమైనది మరియు సదరు వార్డుల విభజన హద్దుల నిర్ణయముపై తగు సూచనలు / అభ్యంతరములు తెలియజేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవటమైనది. 64 వార్డుల హద్దుల నిర్ణయము జాబితాను జతపర్చటమైనది.

(Rc.G1-112467/2019)

2/108- శ్రీ G.V. మారుతి శర్మ, జూనియర్ అసిస్టెంట్, కోడ్ నెం. 4503, తేది. 11-12-2019న ఎగ్జిక్యూటివ్ అధారిటీ వారికి సమర్పించిన దరఖాస్తులో గుణదలలోని విజయవాడ నగరపాలక సంస్థ ఎంప్లాయీస్ కాలనీలోని ప్లాటులకు గతంలో తాను ఆర్థిక మరియు అనారోగ్య సమస్యల వలన దరఖాస్తు చేసుకొనలేక పోయినట్లు తదుపరి దరఖాస్తు చేసుకున్నట్లు, తాను 2020లో రిటైర్మెంట్ అవుచున్నట్లు తనకు ప్లాటు కేటాయించవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై తెలియచేయునది గుణదలలోని RS No. 73P, 74P, 82, 83, 93 మరియు ఇంతర సర్వే నెంబర్లలో మొత్తము ఎ. 56.63 సెంట్ల భూమి విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యోగులకు లాభ నష్టం లేని ప్రాతిపదికన కేటాయించుటకు కొనుగోలు చేయబడినది. ఉడా వారిచే ఆమోదించిన లే అవుట్ LP.No. 21/2009 ప్రకారము 711 ప్లాటులను 100 చ.మీ., 150 చ.మీ., 200 చ.మీ. లుగా 3 కేటగిరీలుగా విభజించడమైనది. సదరు ప్లాటులకు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు కౌన్సిల్ తీర్మానము ప్రకారము లాటరీ విధానము ద్వారా కేటాయించబడినది. ప్లాటు ఖరీదును 2003-04 లో నిర్ణయించిన రేటు

ప్రకారము వసూలు చేయబడినది. మరియు సదరు కాలనీ అభివృద్ధికి అంచనా వేయబడిన ఖరీదును వసూలు చేయబడినది.

మొత్తము 711 ప్లాటులలో విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యోగులలోని వివిధ కేడర్లలో పని చేయుచున్న వారికి 639 ప్లాటులు కేటాయించబడినవి. 72 ప్లాటులు ఈ క్రింద తెలిపిన విధముగా ఖాళీగా వున్నవి.

| | | |
|---|---|---|
| 1. 100 చ.మీ. ప్లాటులు | ... | 39 |
| 2. 150 చ.మీ. ప్లాటులు | ... | 10 |
| 3. 200 చ.మీ. ప్లాటులు | ... | 23 |
| | | ------ |
| మొత్తము | | 72 |
| | | ------ |

సదరు ఖాళీ ప్లాటులు కేటాయించవలసినదిగా విజయవాడ నగరపాలక సంస్థ లోని వివిధ కేడర్లలోని 886 ఉద్యోగులు దరఖాస్తు చేసుకొని యున్నారు. గత కమీషనరు గారు సదరు ఖాళీ ప్లాటుల కేటాయింపుపై నిర్ణయము కొరకు ఈ క్రింది అధికారులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసి నివేదిక ఇవ్వవలసినదిగా కోరియున్నారు.

| | | |
|---|---|---|
| 1. అదనపు కమీషనరు (జనరల్) | .... | చైర్మన్ |
| 2. చీఫ్ ఇంజనీర్ | .... | మెంబర్ |
| 3. సూపరింటెండింగ్ ఇంజనీర్ | .... | మెంబర్ |
| 4. డిప్యూటీ కమీషనరు (రెవిన్యూ) | .... | మెంబర్ |
| 5. సిటీ ప్లానర్ | .... | మెంబర్ |

అయితే సదరు కమిటీ వారు నివేదిక ఇచ్చియుండలేదు. సదరు ఖాళీ ప్లాటుల కేటాయింపు కొరకు మొత్తము 886 దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను విజయవాడ నగరపాలక సంస్థ ఆఫీసు నోటీసు బోర్డులో వుంచి యున్నారు. గౌరవ మాజీ మేయరు గారు ది.4-5-16 గల లేఖలో విజయవాడ నగరపాలక సంస్థ ఆదాయము కొరకు 72 ఖాళీ ప్లాటులను ఆక్షన్ వేయవలసినదిగా చర్యలు తీసుకొనవలసినదిగా కోరియున్నారు.

సదరు లిస్టు ప్రకారము దరఖాస్తుదారు శ్రీ G.V. మారుతీశర్మ పేరు సీరియల్ నెం.88 లో వున్నది. 200 చ.మీ. ప్లాటులు 23 మాత్రమే వున్నవి. ఇతనికి ముందు 1 నుండి 87 వరకు దరఖాస్తుదారులు వున్నారు.

అయితే ది.2-1-2020 ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారి ది.2-1-2020 నోటు ప్రకారము దరఖాస్తుదారు తెలిపిన విధముగా గతములో ప్లాటు ఆఫర్ చేసినా తన ఆర్థిక ఇబ్బందుల వలన కొనలేక పోయినట్లు ప్రస్తుతము రిటైర్మెంట్ స్థాయిలో ఉన్న అతని పరిస్థితిని అర్థం చేసుకొని మానవతా దృష్టితో ఆమోదించుటపై నోటు వ్రాసినారు.

ఇందుపై గుణదల విజయవాడ నగరపాలక సంస్థ ఎంప్లాయీస్ కాలనీ లోని ఖాళీ ప్లాటులలో 200 చ.మీ. స్థలము ప్లాటు ప్రస్తుతము మార్కెట్ విలువ ప్రకారము (ప్రస్తుత మార్కెట్ విలువ చ.గ. 13950/-లు) మరియు సదరు కాలనీ అభివృద్ధికి ఉద్యోగులు చెల్లించిన విధముగా infrastructure విలువ చెల్లించుటపై కేటాయించుటపై నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందుంచుచూ వ్రాయబడిన ఆఫీసు నోటు చదవడమైనది.

(Rc.G9-13312/95)

3/109- శ్రీమతి బి.వి.యల్.కుమారి తాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ, కాకినాడ డిపో యందు రన్నింగ్ స్టాఫ్ కండక్టర్ (స్టాఫ్ నెం.600528) గా ది.01-09-1999 సంవత్సరము నుండి విధులు నిర్వహించుచున్నానని, తాను “Lumbar dischernation in L4L5” వ్యాధితో బాధ పడుతున్నానని, తను రన్నింగ్ స్టాఫ్ కండక్టర్ గా విధులు నిర్వహించలేకపోవుచున్నానని మరియు తను గ్రాడ్యుయేట్ నని, కావున తన యొక్క సేవలను విజయవాడ నగరపాలక సంస్థ డిప్యుటేషన్ పై వినియోగించుకొనవలసినదిగా కోరినారు.

అందుపై విజయవాడ నగరపాలక సంస్థ నందు సదరు అర్జీదారు గ్రాడ్యుయేట్ అని తెలియజేసినందున మరియు ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా తన యొక్క సేవలను జూనియర్ అసిస్టెంట్ గా ఓన్ పే పై foreign సర్వీసు షరతులు మరియు నిబంధనలకు లోబడి ఆమె సేవలను డిప్యుటేషన్ పై ఒక సంవత్సర కాలము వినియోగించుకొనుటకు అనుమతించు విషయమై.

విజయవాడ నగరపాలక సంస్థ నందు పని చేయు సిబ్బందికి జి.ఓ.నెం.81, MA&UD (D2) Dept., తేది.15-02-2019 ప్రకారము ట్రెజరీ నుండి 010 పద్దు ద్వారా ది.01-04-2019 నుండి జీత భత్యములు చెల్లించుటకు ప్రభుత్వం వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు.

ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి శ్రీమతి బి.వి.యల్.కుమారి, రన్నింగ్ స్టాఫ్ కండక్టర్ (స్టాఫ్ నెం.600528) గారికి సంబంధించిన పోస్టు విజయవాడ నగరపాలక సంస్థ నందు మంజూరు చేయబడనందున వారికి ట్రెజరీ నుండి జీత భత్యములు చెల్లించుటకు వీలుపడదు. మరియు వారికి చెల్లించబడు జీత భత్యములు మొత్తము సంవత్సర కాలమునకు షుమారుగా రూ.6,50,000/-లు ఖర్చు అగును.

కావున, సదరు శ్రీమతి బి.వి.యల్.కుమారి, రన్నింగ్ స్టాఫ్ కండక్టర్ (స్టాఫ్ నెం.600528) యొక్క సేవలను విజయవాడ నగరపాలక సంస్థ యందు డిప్యుటేషన్ పై ఒక సంవత్సర కాలము జూనియర్ అసిస్టెంట్ గా మరియు జీతములు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ పద్దు నుండి చెల్లించుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరుతూ వ్రాయబడిన ఆఫీసు వారి ప్రతిపాదనను చదవడమైనది.

(Rc.C24-101435/2019)

4/110- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్, సైన్స్ అండ్ టెక్నాలజీ (SEC.I) డిపార్టుమెంటు వారు "కృష్ణా-గోదావరి కాలువలు శుభ్రము చేయు మిషన్" కొరకు ఈ దిగువ తెలిపిన విధముగా కమిటీ ఏర్పాటు చేయబడినది.

| | | |
|---|---|---|
| 1 | Chief Minister | Chairperson, ex-officio |
| 2 | Chief Secretary | Vice-Chairperson |
| 3 | Eminent environmentalists in the related field/Eminent Members of NGOs working in the related field. | Members (to be nominated by the Government) |
| 4 | Special C.S/ Prl.Secy /Secretary for Water Resources Department | Member, ex-officio |
| 5 | Special C.S/ Prl.Secy /Secretary for Municipal Administration and Urban Development Department | Member, ex-officio |
| 6 | Special C.S / Prl.Secy /Secretary for Panchayat Raj and Rural Development Department | Member, ex-officio |
| 7 | Special C.S / Prl.Secy / Secretary for Environment, Forests, Science & Technology Department | Member, ex-officio |
| 8 | Mission Director, Clean Krishna – Godavari Canals | Member Secretary, ex-officio |

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల బందరు కాలువ, ఏలూరు కాలువ మరియు రైవేస్ కాలువలో కలియు సల్లేజ్ అవుట్ లెట్స్ ను నియంత్రించుట కొరకై డి.పి.ఆర్. తయారు చేయు నిమిత్తము జి.వో.ఆర్.టి. నెం.1107, తేది.10-12-2018 MA&UD(Budget) డిపార్టుమెంటు వారి ఉత్తర్వుల నందు రూ.107.09 లక్షలు Account 2217-05-191-11-07-310-319 (Assistance to Vijayawada Municipal Corporation for Infrastructure Development) రూ.75.00 కోట్ల నిధుల మంజూరు ఉత్తర్వులు నందు జారీ చేయబడినది.

అందులో భాగముగా విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో సుమారు 6.00 కి.మీ గల రైవేస్ కాలువను శుభ్రము చేయుట, రైవేస్ కాలువ నందు కలియుచున్న సల్లేజ్ అవుట్ లెట్స్ నీటిని మళ్ళించి ట్రీట్ మెంట్ చేయుట, కాలువ గట్ల నందు సాలిడ్ వేస్ట్ నియంత్రణ మేనేజ్మెంట్, సుందరీకరణ మరియు గ్రీనరీ అభివృద్ధి మొదలగు పనులను చేపట్టవలసి యున్నది.

పైన తెలిపిన పనులకు గాను ఈ క్రింది విధముగా డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ మరియు వాటికి అగు అంచనా ఖర్చులు తయారు చేయబడినది.

| Sl. No. | Description | Estimate Cost Rs. In Lakhs | O&M Cost Rs. In Lakhs |
|---|---|---|---|
| | **Ryves canal rejuvenation in Vijayawada Municipal Corporation limits** | | |
| 1 | Canal bunds cleaning | 50.00 | - |
| 2 | Liquid waste management | | |
| | a) Construction of Intermediate pumping station<br>1) 2.00 MLD - Rs.171.21 Lakhs<br>2) 3.00 MLD - Rs.397.68 Lakhs<br>3) 3.00 MLD - Rs.414.56 Lakhs<br>4) 2.00 MLD - Rs.202.93 Lakhs | 4102.10 | 112.05 |
| | b) Construction of STPs<br>1) 10.00 MLD - Rs.1915.72 Lakhs<br>c) 300mm dia Interception and diversion pipe line - Rs.1000.00 Lakhs | | 121.66 |
| 3 | Solid Waste Management | 304.00 | 68.20 |
| 4 | Beautification & Greenery (2 sides x 6 KM) at Rs.1.10 Cr / Km | 1320.00 | 300.00 |
| 5 | Solar Panel 100 KW (6 Km / Rs.1.00 Cr.) | 200.00 | 20.00 |
| | **Total** | **5976.10** | **621.91** |

సదరు ప్రతిపాదనలు, పరిపాలన మంజూరు కొరకు **ఆంధ్రప్రదేశ్ మిషన్ ఫర్ క్లీన్ కృష్ణా-గోదావరి కెనాల్స్** వారికి నివేదించవలసి యున్నందున పైన తెలిపిన ప్రతిపాదనలు ఆమోదము కొరకు మరియు సదరు ప్రతిపాదనలు ఆంధ్రప్రదేశ్ మిషన్ ఫర్ క్లీన్ కృష్ణా-గోదావరి కెనాల్స్" వారికి మిషన్ డైరెక్టర్ వారి ద్వారా పంపుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరడమైనది.
(Rc.EE-PD-III(Parks)-101774/2020)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు,
,, నోటీసు బోర్డునకు.

**పుర పరిపాలనా శాఖ**

నుండి:
శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,
సెక్రటరీ.
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**టు:**
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్,
కృష్ణా.

తేది. 23-01-2020

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – కౌన్సిల్ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.23-01-2020 గురువారం ఉదయం 11-00 లకు జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.
నకలు: కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.23-01-2020 గురువారం ఉదయం 11-00 లకు జరిగిన**
**కౌన్సిల్ వారి సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/107 | రికార్డు చేస్తూ ఆమోదించడమైనది. |
| 2/108 | ఆమోదించడమైనది. |
| 3/109 | ఆమోదించడమైనది. |
| 4/110 | ఆమోదించడమైనది. |

సం./-ఎ.ఎండి.ఇంతియాజ్,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.